

-డి. త్రినాథరావు

"నే నా పిల్లను చేసుకోను" అన్నాడు వనపతి మొహమంతా కందగడ్డలా చేసుకొని.

"కారణం చెప్పకుండా చేసుకోనంటే సరిపోతుందా?" అన్నాడు కైలాసపతి విసుక్కొంటూ.

"నేనేమీ చెప్పలేను. కానీ, నాకిష్టంలేదన్నయ్యా." వీలయినంత సౌమ్యంగా చెప్పాడు.

"అదికాదురా, వనం. ఆ పిల్లకేం తక్కువయిందని? చదువా — బి. ఎ. పాసయింది. కట్నం పదివేల దాకా ఇస్తామంటున్నారు. అందానికేమి తక్కువయిందని కాదని నీవూ ఒప్పుకొంటున్నావు. చక్కగా ఉద్యోగం చేస్తూ రెండువన్నర వందలు సంపాదిస్తున్నది. ధరలు మండిపోతున్న రోజుల్లో, మీ ఇద్దరూ సంపాదిస్తుంటే జీవితం సాఫీగా నడిచిపోతుంది.

"నన్ను చూస్తున్నావుగదా. ఉన్నది ముగ్గురు పిల్లలే అయినా, ఎంత అవస్థగా ఉందో, చూడు. నీకన్నా పెద్దవాడిగా నే నిచ్చిన సలహా ఆలోచించి, నీ నిర్ణయం తెలియజేయి. తొందరపడకు. నీ మనసులో మరొహారెవరైనా ఉంటే చెప్పు. జీవితంతో దాగుడుమూత

లాడవద్దు" అన్నాడు కైలాసపతి, ఇక తను చెప్ప వలసిందేమీ లేదన్నట్టు.

"అలాంటి దేమీ లేదన్నయ్యా. అమ్మా, నాన్నా లేని కొరత కనిపించకుండా పెంచావు. నీ సలహా కాదనలేను. అందుకు కారణం కూడా వివరించలేను." తల వంచుకొని నిలబడ్డాడు వనపతి.

"సరే, నీ ఇష్టం. కానీ, మరో సారి ఆలోచించు" అంటూ చరచరా వెళ్ళిపోయాడు. అన్నయ్య మనస్సు కష్టపెట్టానేమోనని క్షణం తటపటాయించాడు. అలా అని చంద్రలేఖని చేపట్టేందుకు తయారుగాలేడు. కారణం ఏమని వివరించగలడు? అవి అన్నీ చెప్పలేడు. చెప్పితే తేలిగ్గా తీసిపారేసి నవ్వుతాడు. కానీ, తన గుండెల్లో మండుతున్న జ్వాలల్ని పక్కకు పెట్టి ఎలా ఈ పెళ్లి చేసుకోగలడు?

బహుశా తన్నెలా బలవంత పెడుతున్నారో, చంద్రలేఖను కూడా అలాగే మెడలు వంచారేమో? ఆమె ఏమయితే తనకెందుకు? 'నేనుమాత్రం మముఖుణ్ణి కాను' అంటూ గొణుక్కొన్నాడు.

ఆదే మాటల వదినతో చెప్పాడు వనపతి. మాట్లాడ లే దామె.

• • •

ఆదివారం సాయంత్రం. వనపతి నీటుగా తయారయి టాంక్‌బండ్ దగ్గిరికి చేరుకొన్నాడు. వేసవి గాడ్పులతో చిరాకెత్తిన తనువుకు హుస్సేన్‌సాగర్ మీదనుండి వచ్చే చల్లని గాలి ఎంతో హాయనిపించింది.

అతని ఆలోచన చంద్రలేఖ మీదికి మళ్లింది. పెళ్లిచూపుల తతంగం ముగిసిన రెండో రోజున ఆఫీసులో ఆతనికి ఎదురయింది. నిర్లక్ష్యంగా చూస్తూ దాటి వెళ్లిపోయింది. 'హుఁ. ఎంత అహంభావం మనిషికి! తనకంటె అందమయినవా శ్లెవరూ ఉండరనుకొంటుంది కాబోలు. ఎంత గర్వం! ప్రతి మాటకి మిడిసిపాటు. అయినా ఆవి డెలా పోతే ఎందుకు?

'ఆమె ఎలా పోయినా, ఆమె చేసిన అవమానాన్ని ఇంకా మరిచిపోలేడు. ఇప్పుడేకాదు, ఎప్పటికి మరిచి పోలేడు. గతం మీదికి అతని మనస్సు దండయాత్ర చేసింది.

ఇన్‌స్పెక్టరుగా పోస్టింగు ఆర్డర్సు వచ్చాయి. అదీ హైదరాబాదులోనే. ఎంతో సంతోషపడ్డాడు. ఉంటున్న చోటె ఉద్యోగంలో చేరడం అదృష్టంకాదా? నా అంటూ ఉన్న ఒక్క అన్నయ్యను వదిలి ఏదో ఊరు పొమ్మనకుండా, అక్కడే ఉద్యోగం వచ్చినందుకు భగవంతుణ్ణి తలుచుకోకుండా ఉండలేకపోయాడు.

మంచి రోజు చూసి చేరమని వదిన చెప్పినపుడు తల ఊపాడు. వదిన నిర్ణయించిన రోజునే జాయినయ్యాడు. హెడ్ గుమాస్తా తనని అందరికి పరిచయం చేశాడు. అందర్నీ తనకూ పరిచయం చేశాడు.

"ఇతను రామనాథం. యు.డి.సి. గా పది సంవత్సరాల అనుభవం. కొమ్ములు తిరిగిన ఆఫీసర్లనయినా ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించే బాపతు. (ఈ చివరిది మెల్లిగా నా చెవిలో ఊదాడు.) ఇతడు కృష్ణశాస్త్రి, యు. డి. సి. మేమందరం 'లిటిగేషన్ శాస్త్రి' అంటాం. అలా అనిపించుకోవాలనే అతని ఉబలాటం. ఈమె చంద్రలేఖ, యు. డి. సి. డైరెక్టు రిక్రూట్. ఇతను భద్రాచలం, స్టెనో. ఇతడు నరసింహం, ఎల్. డి. సి అంటూ పరిచయం చేశాడు. అందరికీ విష్ చేసి చిన్న పార్టీ ఇచ్చాడు. ఆమె మాత్రం ఏమీ తీసుకోలేదు. చిన్నబుచ్చుకున్నాడు వనపతి.

చంద్రలేఖను పరిచయం చేస్తున్నప్పుడు మాటిగా ఆమెను చూడలేదు. కానీ, తరవాత చూసినపుడు అందమైనదే అనుకొన్నాడు. లేగులాబీ రంగుతో పోటీపడే పలచని పెదవులు. చక్రాల్లాంటి నేత్రాలు. పసిమి రంగుతో వింతకాంతులీనే దేహచ్ఛాయ. నవ్వితే చిన్నగా బుగ్గలమీద సొట్టలు పడేవి. కాటుక ఒక పైరెప్పకు మాత్రమే కనిపించేది. ఆ కాటుక గీత పూవిలుకాని చాపంలా కనుకొలకుల్లో ఒకచోట వంగేది, కంటి చివర మరో సారి వంగేది. తల దువ్వడంలో ప్రత్యేకత ఉండేది. నుదుటినుండి కొంచెం దూరం వరకే పాపట కనిపించేది. అక్కణ్ణించి తాచుపాము పడగలా ఏకమయి ఉండేది. పడగమీద కనిపించే పాదాల్లా తలమీద రెండు తల పిన్నులు మెరుస్తూ ఉండేవి. నవ్వితే పలువరస తళుక్కున మెరిసేది. ఎడమ చెవిమీదుగా తలలో ఓ గులాబీ ఉండేది.

ఆ రోజు శుక్రవారం కాబోలు. తాను తొమ్మిదిన్నరకే ఆఫీసు చేరి ఎంక్వయిరీ రిపోర్టులు తయారు చేసుకొంటున్నాడు. చంద్రలేఖ రిక్షా దిగి గుమ్మంలో అడుగు పెట్టింది. తలంటుకొన్నది. గాలికి జుట్టు మెత్తని ముఖమల్ బట్టలా కదులుతున్నది. ఎర్రని బోర్డరుతో తెల్లని టెరిలిన్ చీర, అదే రంగు చోళీ. టెరిలిన్ చీర ఆమె ఆకారాన్ని స్పష్టంగా ప్రతిఫలింపజేస్తుంటే దివినుండి పొరపాటున కిందికి దిగిన దేవకన్య కాదుకదా అనుకొన్నాడు. ఆమెనుండి దృష్టి మరల్చుకోలేక పోయాడు. తిలకంతో బొట్టు పొడవుగా పెట్టుకొన్నది. కంఠానికి పెట్టుకొన్న రాళ్ల నెక్లెస్ నుండి ఇంద్రధనుస్సులో రంగులన్నీ మిళితమయి వింతకాంతుల్ని విరజిమ్ముతున్నాయి. ఆ కళ్లలో అద్వితీయమయిన ఆకర్షణ. ఏదో దివ్యలోకాల్లో తేలిపోతున్నట్టుగా అనిపించిం దతనికి. అందుకే నెత్తిమీద జుట్టులేని రామనాథం, ముసలి హెడ్ గుమాస్తా, స్టెనో భద్రాచలం తినేసేట్టు చూస్తూ కూచుంటారు.

వనపతి సభ్యతలేకుండా చూస్తున్నందుకు "ఛీ, ఛీ" అని గట్టిగానే అనేసి, అటెండెన్సు రిజిస్టర్లో సంతకం పెట్టి, తన సీట్లో కూచున్న దామె. ఆమె అలా అనగానే, స్పృహలోకి వచ్చి తాసే కాయితం మీదికి దృష్టి మరల్చాడు. కొంతసేపు ఏవో పదాలు కనిపించాయి. ఆ తరవాత అవన్నీ అలుక్కుపోయి, చంద్రలేఖ కనిపిస్తున్నది. 'అక్కడ కూర్చున్న చంద్రలేఖ కాగితంమీది కెలా వచ్చిందా?' అని విస్తుపోయాడు. అలా తెల్లబోగానే చిలిపిగా నవ్విం దామె. జడ ముందుకు లాక్కొని సిగ్గుగా చూస్తూ, ఒక్కసారి నవ్వేసి, చేతుల్లో మొహం దాచుకొంది కాగితంమీద చంద్రలేఖ.

"హలో, గుడ్మార్నింగ్, పతీ'" అన్నాడు కో-ఇన్‌స్పెక్టరు వసుమిత్రుడు. "ఆఁ" అంటూ తేరుకొని చుట్టుపక్కల కంగారుగా చూసేటప్పటికి గొల్లుమంటూ నవ్వాడతడు.

"ఏం గురూ, ఊహాలోకాల్లో తేలిపోతున్నట్టున్నావే! అక్కడేమయినా పట్టు దొరికిందా, ఇంకా గాలిలోనే ఊగులాడుతున్నావా."

అతడి వెకిలి హాస్యానికి చిరాకెత్తింది. "పని ఉంది,

---

**ఒక విధంగా ఆమె సంఘమంతే మొదటి నుండి భయంతో పెరిగింది. అతదాని జీవితం అరిటాకు అన్న నానుడి నమ్మిన వాళ్ళలో మొదటిది. ఏ వ్యక్తి అయినా సమీపిస్తుంటే తన జీవితం నాశనమయి నంతగా బాధపడేది. ముభావం ఒక రకంగా తనకు రక్షణగా ఎంచుకొంది. అది చాలామందికి గర్వంగా కనుపించేది. అతడూ అలాగే అనుకున్నాడు. కానీ...**

---

ఇప్పుడే వస్తా" అంటూ వెళుతున్న వనపతిని చూసి మరోసారి గొల్లుమన్నా డతను. విసురుగా తల ఎత్తి ఇద్దర్నీ చూసిం దామె. వసుమిత్రుడు టక్కున నవ్వాపుజేశాడు. వనపతి ఇవేమీ గమనించకుండా బయటకు వెళ్లిపోయాడు.

ఆనాటి ఆమె రూపం అతడి మనసులో చెరగని ముద్ర అయింది. ఎక్కడ తిరిగినా, ఏది చూసినా చంద్రలేఖ కనిపించేది. ఆ జ్ఞాపకాలనుండి తప్పుకొందామని విశ్వప్రయత్నంచేసి విఫలుడయ్యాడు. ఇంచుమించు పిచ్చివాడిలా తిరిగాడు. అయినా, ఆమెను సమీపించేందుకు ధైర్యం చాలేది కాదు.

కవిత్వం రాయాలన్నంత ఉద్వేగం వచ్చిం దతనికి. కానీ, కవితాకన్య అతణ్ణి చూసి భయపడ్డం వల్ల ఆ కార్యక్రమం విరమించుకొన్నాడు. ఊహల్లో ఊగులాడుతూ, ఓ ప్రేమలేఖ తయారుచేశాడు. అది ఆమె కివ్వాలని కాదు, అలా చదువుతూ కొంత పేద తీర్చుకుందామని రాశాడు. ఆమె కిచ్చేందుకు అసలు ధైర్యం ఏది?

"చంద్రా,

నిన్నెలా సంబోధించినా ఇంకా ప్రియమైనదేదో ధ్వనించలేదనిపిస్తున్నది. నాకు వర్ణనలు రావు. కవిత్వం అంతకన్నా అన్యాయం. కానీ, నా మనసు ఎన్నో భావాల్ని ఏర్చి కూర్చింది. దాన్ని అడిగితే నీకు కావలసినన్ని విషయాలు చెబుతుంది. నా హృదిలో చెరగని నీ రూపం నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నది. ఏం చెయ్యను? నీ కెలా బోధపరచను ఈ విషయాలన్నీ? మగవాణ్ణి చూస్తూనే ఏదో పురుగును చూసినట్టుగా చూసే నీకేం తెలుసు ఈ తాపం? ఇంక నిన్ను తలుస్తూ ఇలా కృశించిపోవలసిందే.

—పతి."

ఆరుసార్లు చదువుకొన్నాడు. అరవయి సార్లు 'చంద్రా, చంద్రా' అనుకొన్నాడు. తాపం పెరిగిందేగానీ తరగలేదు. డ్రాయర్లోకి ఆ ప్రేమపత్రాన్ని తోసి, ప్రవరాఖ్యుడు పారిపోయినట్టుగా పారిపోయాడు, బయటున్న కాఫీ హోటల్లోకి.

ఆ ఉత్తరం వసుమిత్రుడు చూశాడు. చంద్రలేఖని ఏడ్పించి, ఆ పొగరు దించాలని ఎంత కాలం నుండో నిరీక్షిస్తున్న అతని కిది సదవకాశం అనిపించింది. చంద్రలేఖ అప్పుడే ఆఫీసరు దగ్గిరికి వెళ్లడం చూసి, వనపతి డ్రాయరునుండి ఆ కాయితం తీసుకొన్నాడు. ఆమె బల్ల దాటుతూ, ఎవరూ చూడకుండా టక్కున

రైటింగ్‌ప్యాడ్ మీదికి విసిరాడు. హెడ్ గుమాస్తా దగ్గరికి వెళ్లి పిచ్చాపాటీ మాట్లాడి, సీట్లోకి వెళ్లి కూచున్నాడు. కొంతసేపటికి పతి కాళ్లీడ్చుకొంటూ వచ్చి కూలబడ్డాడు. పమిత్రుడు ఓ ఫైలు తెరిచి చదువుతున్నట్టు నటిస్తూ టైమ్‌బాంబ్ ఎప్పుడు పేలుతుందా అని నక్కలా చెవులు రిక్కించు క్కూర్చు న్నాడు.

అనుకొన్నట్టుగానే జరిగింది. చంద్రలేఖ ఆ ప్రేమ లేఖ చూడడం, చరచరా పతి బల్ల దగ్గరికి రావడం, అంతమంది ఎదురుగా నాలుగూ దులపడం, ఆ కాయితం మొహాన కొట్టి, "ఇలాంటి పిచ్చి పనులు ముందు ముందు చేయకు, జాగ్రత్త!" అని ఉరిమిచూసి వెళ్లి పోవడం వరసనే జరిగాయి. స్టేజిమీద డ్రామా చూస్తున్నంతగా ఆనందించారు అక్కడున్న నలుగు రూనూ (పూర్ణనుగాడితోసహా).

ఒక పక్క అవమానం, మరోపక్క కోపం, ఏం యులేని నిస్సహాయత, ప్రతీకార కక్ష అన్నీ జువ కొట్టాయి. కాని, తప్పు అతడిదని సాక్ష్యం (నిజ మయినా, కాకపోయినా) ఉండడంతో మరి మాట్లాడ లేకపోయాడు. ఆ కాయితం ఆమె కెలా చేరిందో అతడికి తట్టలేదు. 'ఎవరి పని ఇది' అని ఆలోచించాడు గానీ, నిర్ణయించుకోలేకపోయాడు.

కాయితం అక్కడ వేసిన వాళ్ల మీదకన్నా, ఆమె నోటి దురుసుతనానికి కోపం కలిగింది. అంత అహంభావం పనికిరాదని ఏదేదో అనుకొన్నాడు గానీ, బయటికి అన లేదు. అంటే, మరో తుపాను విరుచుకు పడవచ్చుని జడిశాడు. 'ఆ పని నేను చేయలే' దని చెప్పాలను కొన్నాడు. అభిమానం అడ్డుపడింది. 'ఎందుకు నాళ్లా వేళ్లా పడ్డం' అని సమాధానపరచుకొన్నాడు.

ఎంత మరిచిపోదామన్నా మరువలేక, అభిమాను సుయోధనుడు అవమానాగ్నిచే దహింపబడ్డట్టుగా పన పతి విలవిల్లాడాడు. క్షణక్షణానికి ఆమె మీద ద్వేషం పెరుగుతూ వచ్చిందేగానీ తరగలేదు. తిరిగి అవమాన పరచాలని లేదు. తను చేసిన తప్పు తెలుసుకొనేలా చెయ్యాలని తీవ్రంగా ఆలోచించాడు. దారి కనిపించ లేదు.

పిలుసంతగా ఆమెను తప్పుకు తిరగడం ప్రారం భించాడు. ఎప్పుడైనా ఏంక్వయిరీల మిషతో తిరిగేవాడు. అయిదు దాటిన తరవాత, అంటే ఆఫీసు విడిచిన తరవాత వచ్చి రిపోర్టులు ఇచ్చి వెళ్లేవాడు. అందు మూలంగా ఆఫీసరు చేత రెండుసార్లు అక్షింతలుకూడా వేయించుకోవలసి వచ్చింది. అరెండుప్పు రిజిస్టర్లో వారాని కొక్కసారే సంతకాలు.

అతడి స్థితి చూసి పమిత్రుడు చాలా బాధ పడ్డాడు. "ఆమెమీద ఉన్న కోపం కొద్దీ ఈ పని చేశాను. ఏమీ తెలియని నిన్ను కష్టపెట్టాను. నన్ను మన్నించు, పతీ!" అని అడిగాడు. "నెవర్ మైండ్, ఫ్రెండ్, జరిగిందేదో జరిగిపోయింది" అని అతడి వీపు తట్టి వెళ్లిపోయాడు. ఇది మూడు నెలల నాటి మాట.

రెండు రోజుల క్రితం అన్నయ్య, "ఏదో సంబంధం వచ్చింది. చూసివద్దాం" రమ్మంటే వెళ్లాడు. అక్కడ చూడబోయేది చంద్రలేఖ అంటేమాత్రం వెళ్లేవాడు కాదు."ఆయన నాన్నగారికి స్నేహితుడు. వాళ్లమ్మాయిని తన కోడలుగా చేసుకొంటానని నాన్నారు ఎప్పుడు అంటుండేవారట. ఆయనను నేను కూడా ఎరుగుదు" నని చెప్పిన మీదటే బయలుదేరాడు.

అక్కడ చంద్రలేఖను చూసి ఆశ్చర్యపోయాడు. ఆమె తండ్రి, "అమ్మాయి మా డిపార్టుమెంటులోనే పనిచేస్తున్నది ..." అంటూ ఇంకేవో చెబుతున్నాడు కాని, బుర్రకెక్కలేదు. తన నోట మాట రావడంలేదు. ఆయన అడిగినదానికల్లా అన్నయ్యే జవాబు చెప్పాడు. వచ్చేప్పుడు మాత్రం "వస్తానండి" అని అన్నాడు. అది తనకే వ్యంగ్యంగా వినిపించింది.

తన నంతగా అవమానించిన ఆమెను ఎలా చేసుకో గలడు? ఆ రోజు నలుగుర్లో నవ్వులపాలు చేసి, తనంత అందగత్తె లేదని విర్రవీగే ఆమె కీమాత్రం శాస్తి జరగవలసిందే. తనను చూస్తే ఇంకెవరు తిరస్కరించ రన్న ఆమె నమ్మకం పటాపంచలుచేసి ప్రతీకారం తీర్చుకోగలిగాడు. ఇప్పుడెంతో హాయిగా ఉన్నట్టున్నది. నవ్వుకుంటూ చెక్కబెంచీ 'పెవక్కి' జారగిలపడ్డాడు. చిన్నగా మూలిగింది బెంచీ.

"అంతగా నవ్వుకుంటున్నారు, ఏం తలుచుకొని?" పరిచయమైన కంఠధ్వని విని ఉలిక్కిపడ్డాడు. షాక్ తిన్నట్టు పైకి లేచి నిలుచున్నాడు.

"మీరా?" అప్రయత్నంగా అనేశాడు.

"నేనే! ఏం అంతగా ఆశ్చర్య పోతున్నారు? నేనిక్కడి కెలా వచ్చాననా? మా ఊహల్లో ఉండి ఇంక మీ మనసు బాధపెట్టడం ఇష్టంలేక, అక్కణ్నుండి ఉరికి మీ పక్కనే కూర్చున్నాను" అంటూ నవ్వింది చంద్రలేఖ.

"మంచిది. ఇంక ఆ పక్కనే ఉండటం మంచిది" అంటూ విసురుగా లేచాడు. వెంటనే అతని చెయ్యి పట్టుకొన్నది.

"అహాఁ హాఁ. అంత కోపం మంచిదికాదు. తెలిసో, తెలియకో జరిగిన పొరబాటుని చిలవలు పలవలుగా విస్తరింపచేసి పగతీర్చుకోవాలనుకోవడం బుద్ధిమంతుల లక్షణం కాదు."

"అవును, నేను బుద్ధిమంతుణ్ణి కాదు. బుద్ధిగా ఉండదలుచుకొన్నవాళ్లు నాతో మాట్లాడకుండా ఉండటం ఉచితం." మొండిగా జవాబిచ్చాడు పతి. ఏదో వింత జరుగుతున్నట్టు ఓ నాలుగయిదు తలకాయలు పెట్టి పట్టి చూడ్డం ప్రారంభించాయి. చంద్రలేఖ సిగ్గుపడింది.

"కూర్చోండి. ప్లీజ్. అందరూ మననే చూస్తు న్నారు" అంది మెల్లగా. అతడు అసహనంగా చూసి కూచున్నాడు.

"మీకు నామీద కోపం వచ్చిందని తెలుసు. కక్ష తీర్చుకోవాలన్న పట్టుదలతో వ్యవహరిస్తున్నారు తప్ప, నిజం చెప్పండి, నన్ను ప్రేమించడం లేదూ?"

"లేద" అన్నాడు కసిగా.

"ఆ మాట మీ మనసునుండి వచ్చింది కాదు. నా హృదిలో చెరగని ముద్ర వేశాను. 'నన్ను ప్రేమించ లేద'ని బుకాయిస్తే కుదరదు."

"ఎందుకు కుదరదు? అదే కుదురుతుంది."

"మిమ్మల్ని అవమాన పరిచానన్న దృష్టి తప్పితే నా మనఃస్థితి ఆలోచించడం లేదు. నేను చెప్పేది విని నిర్ణయించండి.

"ఒకవిధంగా నేను ఈ సంఘమంటే మొదటి నుండి భయంతోనే పెరిగాను. 'ఆడదాని జీవితం అరిటాకు' అన్న నానుడి నమ్మిన వాళ్లలో నేను మొదటి దాన్ని. ఏ వ్యక్తి అయినా సమీపిస్తుంటే నా జీవితం నాశనమయినంతగా బాధపడతాను. నా ముఖభావం ఒక రకంగా నాకు రక్షణగా ఎంచుకొన్నాను.

"అది చాలా మందికి గర్వంగా కనిపిస్తుంది. మీరు కూడా అంతే అనుకొంటున్నారు కదూ. కానీ, మీ లేఖ నాలో శాశ్వతంగా చోటు చేసుకొంది. అంత బలంగా ముద్రవేసిన వారూపం మీకు అపురూప మయిందన్నది తలపుకు రాగానే పులకించిపోయేదాన్ని.

"తరవాత నాన్నగారు మీ అన్నయ్యను కలుసు కోవడం జరిగింది. మీ పేరు, ఉద్యోగం విన్న తరవాత మీరేనని నిశ్చయించుకొని. ఎంత ఆనందపడ్డానో తెలుసా? మీకు నామీద కోపం ఉందని గ్రహించాను. కానీ, పగతీర్చుకొనే పట్టుదలతో ఉన్నా రనుకోలేదు. నిజం చెప్పాలంటే, మిమ్మల్ని అలా అన్నందుకు అప్పుడే ఎంతో బాధపడ్డాను. క్షమించమని అడిగేందుకుకూడా అవకాశ మివ్వలేదు మీరు.



"ఏమిటది?",
"ఈ ఏనుగుతొండంలో ఏదో సారా ఉంది, సార్!"

"మీరు తిరస్కరించినందుకు నాన్నగారెంత బాధ పడ్డారో మీకు తెలియదు. స్నేహితుని కుటుంబంతో బాంధవ్యం ఏర్పడుతున్నదని ఉబలాటపడ్డారు. పిచ్చి నాన్న! మన ఇద్దరి మధ్య ఉన్న అగాధం ఆయనకేం తెలుసు?

"ఏదో ఉపన్యాసంలా చెబుతూ మీకు విసుగు కలిగిస్తున్నానేమో? నా మనసు విప్పి మీ ముందు పరిచాను. ఆలోచించి ఆదరించినా, కాలదన్నినా మీ ఇష్టం" అంటూ చిన్న చిన్నగా సాగిపోతున్న హుస్సేన్ సాగర్‌లోని అలలను చూస్తూ కూచున్నది.

పతి ఆమెనే చూస్తూ కూచున్నాడు. ఎప్పటి నుండి అలా చూస్తున్నాడో అతనికే తెలియదు. ఆమె తనని ప్రేమించిందంటే నమ్మకం కలగడం లేదు.

అతడు ఎంతసేపటికి మాట్లాడకపోవడంతో చంద్ర లేఖ పైకి లేచింది.

"మీరు మనసు మార్చుకో దలుచుకోలే దనుకొం టాను. సరే, నే నింక వస్తాను" అంటూ జబుక్కరించింది.

"చంద్రా, జస్ట్ ఎ మినిట్." ఆమె చెయ్యి పట్టు కొని కూచోబెట్టాడు. ఓ పిల్లగాలి తెమ్మెర మెల్లగా వచ్చి ఇరువురిని పట్టిబెట్టి ముందుకు సాగిపోయింది. ★